సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

మంగళవారం 10 నవంబర్ 2026

పుట్టపర్తిలో పంచాయతీ.... ఎన్నికల సమరానికి శంఖారావం

పంచాయతీ ఎన్నికల మాస్టర్ ట్రైనర్లకు కలెక్టర్ దిశానిర్దేశం

పారదర్శక ఎన్నికలే లక్ష్యమన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, నవంబర్ 09 (సీమవార్త బ్యూరో) :



రెండవ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2026ను పారదర్శకంగా, ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ వద్ద గల రెవెన్యూ భవన్‌లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్, రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు శిక్షణార్థులకు సమగ్ర శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిక్షణ పొందిన వారు డివిజన్ల వారీగా తమ పరిధిలోని మండలాల్లో స్టేజ్-1, స్టేజ్-2లో ఆర్ఓలు, పీఓలు, ఏపీఓలు, రూట్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వాలని నిర్దేశించారు. ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధివిధానాలు, సాంకేతిక అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై కులంకషంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకట రత్నం, డీడబ్ల్యూఎంఏ పీడీ విజయ ప్రసాద్, మండలాల వారీగా ఎంపికైన టీఓటీలు, ఆర్డీఓలు, డీడీఓలు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

పరిటాల ఇలాఖా లో... 100% స్ట్రైక్ రేట్..!”





.....రాప్తాడులో టీడీపీ విజయదుందుభి

.....6 జడ్పీటీసీలు క్లీన్ స్వీప్, 64 ఎంపీటీసీలు కైవసం.

....రాప్తాడు కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహం


.....విజేతలను ప్రత్యేకంగా అభినందించిన పరిటాల సునీత, శ్రీరామ్

మరింత బాధ్యతగా పని చేయాలి నూతన ప్రజాప్రతినిధులకు నిర్దేశం

అనంతపురం డెస్క్ నవంబర్ 9 సీమ వార్త.

రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయదుంధుభి మోగిస్తూ క్లీన్ స్వీప్‌ను నమోదు చేసింది. నియోజకవర్గంలోని మొత్తం 06 జడ్పీటీసీ స్థానాలనూ కైవసం చేసుకోవడమే కాకుండా, మొత్తం 81 ఎంపీటీసీ స్థానాలలో ఏకంగా 64 స్థానాల్లో ఘన విజయం సాధించి టీడీపీ తిరుగులేని ఆధిక్యతను చాటిచెప్పింది. ఇందులో ఆత్మకూరు-02, అనంత రూరల్-11, రాప్తాడు-02, - మిగతా3లో





జిల్లా పరిషత్ విజేతలకు అభినందనలు..!!

.....గెలిచిన జడ్పిటిసి లను అభినందించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిర నవంబర్ 9 సీమ వార్త.





నియోజకవర్గం ఐదు మండలాలలో గెలిచిన జడ్పిటిసి లను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అభినందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలలో ఐదు జడ్పిటిసి లను తెలుగుదేశం పార్టీ నాయకులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని కలవగా వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. మండలాల వారిగా మడకశిర మండల జడ్పిటిసి గుండుమల చంద్రప్ప 69 54 ఓట్ల మెజార్టీ సాధించడంతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి చంద్రప్పను ఘనంగా సన్మానించి అభినందించారు. అదేవిధంగా గుడిబండ మండల జడ్పిటిసిగా కేఎన్ పల్లి సురేష్ తల్లి లక్ష్మీదేవమ్మ 4600 మెజార్టీ సాధించగా ఆమెను అభినందించారు. ఆగలి జడ్పిటిసిగా ప్రమీల 3800 మెజారిటీతో గెలుపొంది ఎమ్మెల్యే ఎంఎస్ రాజును కలవగా ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా రోళ్ళ జడ్పిటిసి బి శ్రావణి 750 ఓట్ల మెజారిటీ సాధించి ఎమ్మెల్యేను కలవగా యువత ను ఆదరించిన రోళ్ళ మండల ప్రజలను జడ్పిటిసిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా తుది విడతలో ఫలితాలు వెల్లడైన అమరాపురం జడ్పిటిసి శివ రుద్రప్ప 1360 ఓట్లు మెజార్టీ సాధించి ఎమ్మెల్యేను కలవగా ప్రత్యేక అభినందనలు తెలియజేసి శివ రుద్రప్పను అభినందించారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందించడం జరిగింది. ఐదు మండలాలలో ఐదు జడ్పిటిసిలు టిడిపి కైవసం కావడంతో నాయకులు కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో కేరింతల కొడుతూ ఉత్సాహాన్ని నింపారు. త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా విజయదుంది మోగించి ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకులకు తెలిపారు.

చిలకం గెలుపుతో.... పుట్టపర్తి గడ్డపై మళ్లీ కూటమి హవా

పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన జడ్పీటీసీకి ఘన సన్మానం

ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

కూటమి సుపరిపాలనకే ప్రజల జయముద్ర అన్న జడ్పీటీసీ చిలకం

“ఇది నా గెలుపు కాదు.. పుట్టపర్తి ప్రజల గెలుపు” - చిలకం మధుసూదన్ రెడ్డి

పుట్టపర్తి, నవంబర్ 09 (సీమవార్త బ్యూరో) :



పుట్టపర్తి మండల జడ్పీటీసీగా ఘనవిజయం సాధించిన చిలకం మధుసూదన్ రెడ్డి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తన గెలుపునకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కూడా చిలకం మధుసూదన్ రెడ్డిని సన్మానించారు. అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నాయకులు సైతం ఆయనను సన్మానించారు. పుట్టపర్తి మండల జడ్పీటీసీ ఎన్నికలో చిలకం మధుసూదన్ రెడ్డి కూటమి అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. 2597 ఓట్ల భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారు. - మిగతా3లో

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయని రాజకీయ పార్టీలకు ఓట్లు వేయడం ఎంతవరకు సమంజసం?

రాజ్యాంగ నిర్మాతను గౌరవించని రాజకీయ పార్టీల నాయకులకు ప్రజలు పట్టం కట్టాలా?

ఓటర్లారా.. ఆలోచించండి! రాజ్యాంగ విలువలను గుర్తించండి!!



చెన్నేకొత్తపల్లి నవంబర్ 09 (సీమ వార్త): స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఇటీవల కాలంలో చెన్నేకొత్తపల్లి మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు అలాగే ఒక జడ్ పి టీ సి స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో 5 ఎంపీటీసీ స్థానాలు ను టిడిపి కైవసం చేసుకొని ఏకగ్రీవం చేసుకున్నది. .మిగిలియున్న 8 ఎంపీటీసీ స్థానాలకు అలాగే ఒక ఎంపీటీసీ స్థానానికి ఎన్నికలు జరగగా వీటిలో ఒక జడ్ పి టీ సి అలాగే ఏడు ఎంపీటీసీ స్థానాలు ,టిడిపి కైవసం చేసుకున్నది. అలాగే ఒక ఎంపీటీసీ స్థానం వైసిపి కి దక్కింది. ఇరు పార్టీల తరఫున ఎన్నికల బరిలో వున్న అభ్యర్థులు ఏ ఒక్కరూ కూడా మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వున్నది. ఈ విగ్రహానికి కనీసం ఒక్క పూల మాల కూడా వేయలేదు. గెలచినవారు కూడా అంబేద్కర్ గారి పట్ల కృతజ్ఞత కూడా చూపలేదు. వీరు ఎన్నికల పోటీలో నిలబడడానికి, భారత రాజ్యాంగం ద్వారా ఓటు హక్కును కల్పించి,అవకాశాలు కల్పించిన ఆ మహనీయుడిని పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రజలారా ఆలోచించండి. మనం ఓట్లు ఎవ్వరికీ చేస్తున్నామో ఒక్కసారి ఆలోచించండి.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కనీసం పూలమాల వేసి నివాళులర్పించని రాజకీయ పార్టీల నాయకులకు మనం ఓట్లు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నిస్తున్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కల్పించే రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడిని గౌరవించలేని రాజకీయ నాయకులు ప్రజలకు ఏ విధమైన సామాజిక న్యాయం అందిస్తారనే చర్చ ప్రజల్లో మొదలైంది.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతోనే రాజకీయ నాయకులు పదవులను అనుభవిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం, ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కూడా రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగమే. అలాంటి రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్‌ను స్మరించుకోవడం, ఆయన ఆశయాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత.కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అంబేద్కర్ పేరును ఉపయోగించుకుంటూ, ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసే నాయకులు, రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ, ఆయన ఆశయాల అమలుకు ఎంతవరకు కృషి చేస్తున్నారనేది ఓటర్లు ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది.కుల, మత, ప్రాంతీయ రాజకీయాలకు అతీతంగా సమానత్వం, విద్య, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసే నాయకులకే ప్రజలు ప్రాధాన్యత ఇవ్వాలి. విగ్రహానికి పూలమాల వేయడం ఒక్కటే అంబేద్కర్‌కు ఇచ్చే గౌరవం కాదు. ఆయన రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి.ఓటర్లారా.. ఒక్కసారి ఆలోచించండి! మనకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడి ఆశయాలను గౌరవించని నాయకులకు మన ఓటు వేయడం ఎంతవరకు సమంజసం? వ్యక్తిగత ప్రయోజనాలు, కులాభిమానాలు, మతపరమైన భావోద్వేగాలు, డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా రాజ్యాంగ విలువలకు కట్టుబడి పనిచేసే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉంది.ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ఓటు వేయడమే కాదు.. ఎవరికి ఓటు వేస్తున్నామో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. అదే అంబేద్కర్‌కు మనం అందించే నిజమైన గౌరవం.

చంద్రబాబు కూటమి కొలువులోకి బీటెక్ రవి...



పులివెందుల నవంబర్ 9 (సీమ వార్త): బీటెక్ రవి...ఈ పేరు ఇపుడు టీడీపీలో మారు మోగుతోంది. అంతే కాదు వైసీపీ వారికి ఆ పేరు గుర్తుకు వస్తోంది. దానికి కారణం ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో వైసీపీకి గుక్క తిప్పుకోనీయకుండా చేసిన వారుగా బీటెక్ రవిని అటూ ఇటూ చూస్తున్నారు. ఇంతకాలం ఎవరూ ఏమీ చేయలేని వైఎస్ కోటను పులివెందులలో దాదాపుగా గ్రౌండ్ లెవెల్ నుంచి కూల్చేసిన ఘనత బీటెక్ రవి సొంతం అంటున్నారు. అంతకు ముందు మంత్రిగా ఆదినారాయణ రెడ్డి టీడీపీలో పనిచేసినా సాధించలేనిది, దశాబ్దాల పాటు టీడీపీలో ఉన్న సతీష్ రెడ్డి సైతం ఏ విధంగానూ కదల్చలేని పరిస్థితిని బీటెక్ రవి చాలా ఈజీగా టాస్క్ కంప్లీట్ చేశారు అని టీడీపీ అధినాయకత్వం సైతం మెచ్చుకుంటోంది అంటున్నారు.

అలా మొదలెట్టి మరీ :

ఇక చూస్తే బీటెక్ రవి 2017లో జరిగిన కడప జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటిసారిగా జగన్ చిన్నాన్న వైఎస్ వివేకానంద రెడ్డి ని ఓడించి వైఎస్ కోటను కొంత బీటలు వార్చారు. ఆ తరువాత 2019, 2024లో ఓటమి పాలు అయినా జగన్ ని గట్టిగా టార్గెట్ చేస్తూ వచ్చారు. ఇక కూటమి అధికారంలోకి వచ్చాక పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఏకంగా వైసీపీకి డిపాజిట్లు రాకుండా చేసిన క్రెడిట్ ని కూడా ఆయన కొట్టేశారు. ఇపుడు చూస్తే లోకల్ బాడీ ఎన్నికల్లో పులివెందుల మునిసిపాలిటీ టీడీపీ పరం అయింది. అలాగే జెడ్పీటీసీలలో కూడా కూటమికి సాధించుకుని వచ్చారు. అందుకే బీటెక్ రవిని అంతా గ్రేట్ అంటున్నారు. చంద్రబాబు అయితే రవి పోరాట స్ఫూర్తిని ఆయన చాకచక్యాన్ని కూడా మెచ్చుకున్నారని టాక్ నడుస్తోంది. అంతే కాదు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ సైతం రవి ధీటైన నాయకత్వం పట్ల ప్రశంసలు కురిపిస్తున్నారు అని చెబుతున్నారు.

మంత్రిగానే :

ఈ క్రమంలో బీటెక్ రవికి మంత్రి పదవి ఇస్తే ఎలా ఉంటుంది అన్న చర్చ సాగుతోంది. ఆయనకు అధికారం లేకపోయినా కూటమి మద్దతుతోనే ఇవన్నీ చేసుకుని వచ్చారు. ఆఖరుకు జగన్ ని పులివెందులలో కేవలం ఎమ్మెల్యేగానే ఉంచగలిగారు. క్షేత్ర స్థాయిలో అంతా పసుపు దండు అలాగే కూటమి పార్టీలదే బలంగా కనిపిస్తోంది. అదే రవికి కేబినెట్ మంత్రి పదవి ఇస్తే ఆయన మరింతగా పవర్ ఫుల్ అవుతారని ఇక 2029 ఎన్నికల్లో ఏకంగా జగన్ నే ఢీ కొట్టి అనూహ్య ఫలితాలను పులివెందుల ఎమ్మెల్యే సీట్లో తీసుకుని వస్తారని గట్టిగా నమ్ముతున్నారుట.

వైసీపీకి చెక్ పెట్టేందుకే :

ఇక పులివెందుల అన్నది కూటమికి గట్టి టార్గెట్ గా ఉంది. జగన్ కి అక్కడ చెక్ పడితే మొత్తం వైసీపీ కకావికలం అవుతుంది అన్న స్ట్రాటజీ ఉంది. దానిని స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేశారు. దాని రెస్పాన్స్ ఏపీ అంతా కనిపించింది. కూటమి భారీ విక్టరీని సొంతం చేసుకుంది. ఇక 2029 లో అదే వ్యూహాన్ని ఇంకా పటిష్టంగా అమలు చేయబోతున్నారు అని అంటున్నారు. జగన్ ఇలాకాలోనే పులివెందులలోనే గట్టి పోటీదారునిగా బీటెక్ రవిని దించడం ద్వారా జగన్ ని కట్టడి చేయడమే వ్యూహంగా ఉందని చెబుతున్నారు. అలాగే కడప ఎంపీగా మూడు దఫాలుగా గెలిచి వచ్చిన అవినాష్ రెడ్డిని కూడా దెబ్బ తీయడం జరుగుతుందని అంటున్నారు. మంత్రిగా బీటెక్ రవి ఉంటే మొత్తం కడప జిల్లా అంతటా కూటమి వెరీ స్ట్రాంగ్ అవుతుందని లెక్క వేస్తున్నారు. మరి ఈ ప్రచారం నిజమైతే మాత్రం బీటెక్ రవి కేబినెట్ మంత్రి అవుతారు. ఆ మంత్రి హోదాలోనే 2029 లో ఆయన జగన్ తో నేరుగా తలపడతారు అని అంటున్నారు. మరి ఏమి జరుగుతుందో వేచి చూడాలి.

పెనుకొండలో కూటమి సునామీ.. జడ్పీటీసీ పీఠం కైవసం

:-3219 ఓట్ల మెజారిటీతో యశోదకేశవయ్య సంచలన విజయం.

:-ప్రజా ఆశీర్వాదంతోనే గెలిచానన్న యశోదకేశవయ్య.





పెనుకొండ నవంబర్ 09 సీమవార్త. పెనుకొండ మండల జడ్పీటీసీ ఎన్నికలో కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన టీడీపీ పార్టీ రాష్ట్ర యదవ కార్పరేషన్ డైరెక్టర్ యశోదకేశవయ్య 3219 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. ఈ విజయంతో పెనుకొండ మండలంలో కూటమి హవా సైకిల్ జోరు కొనసాగింది.ఈ సందర్భంగా యశోదకేశవయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, అమూల్యమైన ఓట్లతో ఆశీర్వదించిన పెనుకొండ మండల ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయానికి కృషి చేసిన పెనుకొండ శాసన సభ్యురాలు,మంత్రి సవిత మ్మ,జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు, యువతకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా అండగా నిలిచి, సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.వెంకటగిరి పాళ్యం సర్పంచ్ గా,పెనుకొండ మండల ఎంపీపీ గా చేసిన అనుభవంతో మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి మంత్రి సవితమ్మ సహకారంతో నిరంతరం కృషి చేస్తానని మరోసారి ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

నేషనల్ టోబాకో కంట్రోల్ ప్రోగ్రామ్

టోబాకో ఫ్రీ యూత్ క్యాంపు 4....

పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించిన డాక్టర్ ప్రియాంక.



ధర్మవరం రూరల్ నవంబర్ 09 సీమవార్త : నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాంలో భాగంగా టొబాకో ఫ్రీ యూత్ క్యాంప్ 4.0 ను నిర్వహించినట్లు డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేట యూ.పీ.హెచ్. సి. ధర్మవరం నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పొగాకు వాడడం వల్ల వచ్చే అనర్థాలను గురించి వివరించడం జరిగింది అని తెలిపారు. పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల పొగతాగే అలవాటు ఉన్నవారు, పొగ త్రాగని వారి కంటే పది సంవత్సరాలు ముందే మరణిస్తారని, పొగాకు తాగినప్పుడు ఊపిరితిత్తులలో ప్రవేశించి ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటికి క్యాన్సరు, స్వర పేటిక, గొంతు క్యాన్సర్, మహిళల్లో పునరుత్పత్తి సమస్యలు, గర్భ సమస్యలు, పిల్లల్లో పుట్టుకతోనే శరీర లోపాలు మొదలైనవి జరుగుతాయని పొగాకు అలవాటు కాదు అది నిశ్శబ్ద ప్రమాదమని, పొగాకు వాడకం తగ్గేది కాదు పూర్తిగా మానితేనే క్యాన్సర్ నుండి గెలుపు వస్తుంది,ఒక మంచి నిర్ణయం పొగాకు గుడ్ బై ఆరోగ్యానికి పునాది అని తెలిపారు.ప్రజలందరి చేత భవిష్యత్తులో పొగాకు ఉత్పత్తులను ఉపయోగించమని అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను గాని , సమాజంలో ఇతర వ్యక్తులను గాని పొగాకు ఉత్పత్తులను వాడకుండా చూసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. తరువాత కొత్తపేట బాయ్స్ హై స్కూల్ నందు పిల్లలకు కూడా టాబాకో పై అవగాహన కల్పించటం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ అధికారి శమంతకమణి, మలేరియా హెల్త్ అసిస్టెంట్ మోహన్ కుమార్,,సి.మారుతీ ,యూ.పీ.హెచ్.సి. స్టాఫ్ , ఏ.యన్.యమ్స్ ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

జడ్పీటీసీ... ఎంపీపీ లకు ఘన సన్మానం.



పెనుకొండ నవంబర్ 9 సీమవార్త. స్థానిక సంస్థ ల ఎన్నికలలో గెలుపొందిన జడ్పీటీసీ యశోదకేశవయ్య, ఎంపీటీసీ గా గెలిసి ఎంపీపీగా పేరు ఖరారైన దండు మమత ఈశ్వర ప్రసాద్ ను సీనీయర్ పాత్రికేయులు తలారి మల్లికార్జున (ఈ వార్త),బుట్టె రామాంజనేయులు (సీమవార్త) లుశశుభాకాంక్షలు తెలియజేసి పూలమాలతో సన్మానం చేశారు. ఇంకాను ప్రజల మన్ననలు పొంది ఆదేవుని ఆశీస్సులు లతో అత్యున్నత పదవులు పందాలన్నారు.

ప్రజా ఆశీర్వాదంతో గెలిచిన మహేంద్రకు నాయకుల అభినందనలు

బొమ్మనహాల్, నవంబర్ 9 (సీమ వార్త): బొమ్మనహాల్ మండల స్వతంత్ర జడ్పీటీసీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన కొత్తపల్లి మహేంద్రకు పలువురు మండల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ తనను గెలిపించిన మండల ప్రజలకు, నాయకులకు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలోని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

కార్తీక మాసంలో ప్రతిరోజూ ఆకాశదీపం

-శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం

-భక్తులకు పండితుల ఆహ్వానం



పులివెందుల నవంబర్ 9 (సీమ వార్త): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో ప్రతిరోజూ ఆకాశదీపం వెలిగించే కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు ఆలయ పండితులు నవీన్ శర్మ తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఆధ్యాత్మిక సంప్రదాయంలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపాన్ని వెలిగించ నున్నట్లు వెల్లడించారు. కార్తీక మాసంలో ప్రతిరోజూ ఆకాశదీపం వెలిగించడం వల్ల ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండటంతో పాటు ప్రజలకు శుభం కలుగుతుందని పండితులు పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిరోజూ సాయంత్రం 5.30 గంటల నుంచి 6.30 గంటల లోపు ఆకాశదీపం వెలిగించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాము లై విజయవంతం చేయాలని నవీన్ శర్మ పిలుపునిచ్చారు.

ఓటరు జాబితాలో పేరు లేని వారికి మరో అవకాశం.

-జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి



పులివెందుల నవంబర్ 9 (సీమ వార్త): ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా వివిధ కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేరు చేరని అర్హులైన వారికి.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మరో అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గైర్హాజరు, నివాసం మారడం, మరణం, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి కారణాలతో ఓటరు జాబితాలో పేరు చేరని వారి వివరాలను సంబంధిత పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, పురపాలక కార్యాలయాల్లో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఈ వివరాలను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచాలని సూచించారు. సంబంధిత ఓటర్లకు బూత్ స్థాయి అధికారులు నమోదు పత్రాలను అందజేస్తారని, అందుబాటులో ఉన్న ఫోన్ నంబర్లకు వాట్సాప్, సందేశాల ద్వారా కూడా పంపిస్తారని తెలిపారు. ఓటర్లు తమ పాత ఓటరు గుర్తింపు సంఖ్యతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా ఈసీఐనెట్ యాప్ ద్వారా కూడా నమోదు పత్రాలను పొందవచ్చని వివరించారు. ఇంతకుముందు నివాసం మారని వారు నమోదు పత్రంతో పాటు, గతంలో ఎందుకు సమర్పించలేకపోయారో తెలియజేస్తూ అనుబంధం-బి ప్రకటనను అందజేయాలి. రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన వారు కొత్త చిరునామా వివరాలతో అనుబంధం-సి ప్రకటనను జతచేసి సమర్పించాలి. వీరు ప్రత్యేకంగా ఫారం-8 సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. చిరునామా ఆధార పత్రాలు లేని నిరాశ్రయులకు బూత్ స్థాయి అధికారి పరిశీలన నివేదిక ఆధారంగా నివాస ధ్రువీకరణ కల్పిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6 సమర్పించిన వారు మళ్లీ నమోదు పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి, అర్హులైన వారి పేర్లను తుది ఓటరు జాబితాలో చేరుస్తారని తెలిపారు. గతంలో ఉన్న ఓటరు గుర్తింపు సంఖ్యనే తిరిగి కేటాయిస్తారని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు జాబితాలో పేరు చేర్చుకునే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నిరాశ్రయులు, ఇతర కారణాలతో అందుబాటులో లేని ఓటర్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అదే సమయంలో ఒకరి పేరు రెండుసార్లు నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియను నవంబర్ 20వ తేదీలోగా పూర్తి చేసి, నవంబర్ 22వ తేదీలోగా నివేదిక పంపాలని అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఓడి చెరువు టిడిపి మండల కో ఆప్షన్ సభ్యుని పదవి కోసం పోటా...పోటీ..


వైస్ ఎంపీపీ పదవి....రేసులో ఎవరుంటారో...

బీసీ వర్గాల లేక ఎస్సీ,ఎస్టీలకు కేటాయిస్తారా...?



ఓబులదేవరచెరువు (నవంబర్10)సీమవార్త: ఓడి చెరువు మండలం తెలుగుదేశం పార్టీ కో ఆప్షన్ సభ్యుడి పదవి కోసం పోటా...పోటీ నెలకొంది.ఆ పదవి తమకే కావాలంటూ పలువురు ఆశావాహులు ముందుకు వస్తున్నట్టు సమాచారం.మండల కేంద్రమైన ఓడి చెరువుకు చెందిన పొగాకు షబ్బీర్, మండెం చాంద్ బాషా, కొండకమర్లకు చెందిన ఆర్ఎంపీ వైద్యులు జాకీర్ హుస్సేన్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఎంపీటీసీ స్థానాలు వైసీపీకి7,టిడిపికి7 దక్కడంతో ఎంపీపీ పీఠం ఏ పార్టీకి దక్కుతుందో అనే సందేహమే వీడలేదు. ఈ నేపథ్యంలో మండల కో ఆప్షన్ సభ్యుడి ఎంపిక తెరపైకి రావడంతో ఆ పార్టీ అధినాయకులకు మరో సమస్య ఎదురైంది. అయితే ఎంపీపీ పదవి విషయం తేలిన తర్వాతే మండల కో ఆప్షన్ సభ్యుడి పదవి ఎంపిక ఉంటుందని ఇరు పార్టీల వర్గాలు చెబుతున్నారు.కాగా ఎంపీపీ పదవి తర్వాత వైస్ ఎంపీపీకి కూడా గట్టి పోటీ ఉంటుందని తెలుస్తోంది.ఎంపీపీ పదవి టిడిపిలో ఓసి వర్గాలకు కేటాయించినట్లు తెలుస్తోంది.అయితే వైస్ ఎంపీపీ పదవి బీసీ వర్గాలకా లేక ఎస్సీ,ఎస్టీ వర్గాలకా అన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మిగిలింది.ఈ రెండు పదవుల ఎంపికపై ప్రస్తుతం కసరత్తు జరుగుతోందని టిడిపి,వైసిపి పార్టీ వర్గాల ద్వారా విశ్వసనీయ సమాచారం.

సైకిల్ స్పీడుకు ఊడిన ఫ్యాన్ రెక్కలు



సోమందేపల్లి నవంబర్ 9 సీమ వార్త సోమందేపల్లి మండల వ్యాప్తంగా 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 12 ఎంపీటీసీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నాయి. 1 వ బ్లాక్ సాయి లీల, 2వ బ్లాక్ రమ్యశ్రీ,3వ బ్లాక్ దేవాంగం సోమశేఖర్ , 4 వ బ్లాక్ వనజాక్షి,5 వ బ్లాక్ ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్,మండ్లిలో జనసేన అభ్యర్థి శ్యామలమ్మ , బ్రహ్మసముద్రం అభ్యర్థి రవీంద్ర , కేతిగాని చెరువు అభ్యర్థి లోకేంద్ర, చల్లాపల్లి అభ్యర్థి సుభాషిణి, పందిపర్తి అభ్యర్థి శ్రీనివాసరెడ్డి, నాగినాయన చెరువు అభ్యర్థి సుజాత గెలుపొందారు. కేవలం 2 స్థానాలకే వైసీపీ అభ్యర్థులు పరిమితమయ్యారు. చాలకూరు ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, తుంగోడు ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి రెండు స్థానాలలో గెలుపొందారు.

సుగవాసి ప్రసాద్ బాబుకు ఘనంగా సన్మానించిన చప్పిడి సోదరులు

నూతనంగా ఎన్నికైన జడ్పిటిసి

ఎంపీటీసీల ను సన్మానించిన సుగవాసి





టి సుండుపల్లి నవంబరు 9సీమ వార్త గాలివీడు జడ్పీటీసీగా ఘన విజయం సాధించిన రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబును సుండుపల్లి మండలానికి చెందిన చప్పిడి సోదరులు కూటమి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాయచోటి గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో జనసేన జడ్పీటీసీ బుక్కే మంగే నాయక్, సుండుపల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీలు, సీనియర్ టీడీపీ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు, చప్పిడి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గాలివీడు జడ్పీటీసీగా విజయం సాధించిన సుగవాసి ప్రసాద్ బాబుకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం కూటమి నాయకులు ఒకరినొకరు కలుసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం సుగవాసి ప్రసాద్ బాబు నూతనంగా ఎన్నికైన కూటమి ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకుల మధ్య ఆత్మీయ పలకరింపులు, పరస్పర అభినందనలు చోటుచేసుకున్నాయి.టీడీపీ, జనసేన నాయకులు సమన్వయంతో ముందుకు సాగుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు మడితాడు భాష, కూటమి ఎంపీటీసీలు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ఎంపీపీ గా దండుమమత ఈశ్వరప్రసాద్.



పెనుకొండ నవంబర్ 9 సీమవార్త.జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పెనుకొండలో టీడీపీ జడ్పీటీసీ తో పాటు 8 ఎంపీటీసీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకుంది. పెనుకొండ జడ్పీటీసీ యశోద కేశవయ్య ఎన్నిక కాగా ఎంపీటీసీలు గా దండుమమత ఈశ్వరప్రసాద్(నాగలూరు),మునిమడుగు లక్ష్మీదేవిరవీంద్రరెడ్డి, మావటూరు సంపతి కృష్ణమ్మ,దుద్దేబండ రామకృష్ణ,గుట్టూరు ఆదిశేషు, ఎర్రమంచి రాజశేఖర్, రాంపురం ముత్యాలు నాయక్, శెట్టిపల్లి ఫీరిబాయి ఎంపీటీసీ లుగా గెలుపొందారు.వీరిలో ఒకరిని మండల ప్రజాపరిషత్ చైర్మన్ గా, మరొకరిని వైస్ చైర్మన్ గా ఎన్నుకుంటారు.ఇప్పటికే చైర్మన్ గా దండు మమత ఈశ్వర ప్రసాద్ పేరు ఖరారు కాగా వైస్ చైర్మన్ ఎవరనేది సందిగ్ధం కొనసాగుతుంది.మునిమడుగు ఎంపీటీసీ ఎన్నికైన లక్ష్మీదేవిరవీంద్రరెడ్డి తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి రాములమ్మకు గట్టి పోటి ఇచ్చి 682 ఓట్లతో గెలుపొందారు. వైకాపా తరుపున ఎంపీటీసీ గా నిలబడిన రాములమ్మ బోయ సామాజిక వర్గానికి చెందిన బలమైన అభ్యర్థి, కాగా ఆగ్రామాలలో బోయ సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నారు.అయిన టీడీపీ అభ్యర్థి లక్ష్మీదేవి రవీంద్ర రెడ్డి తన ప్రత్యర్థికి గట్టి పోటి ఇచ్చి 682 ఓట్లతో గెలుపొంది ఎక్కువ మెజార్టీ తెచ్చుకున్న ఎంపీటీసీ గా పేరు తెచ్చుకున్నారు.అలాగే గుట్టూరు ఎంపీటీసీ ఆదిశేషు గుట్టూరు, వెంకటగిరిపాళ్యం రెండు పంచాయితీ లు కలిపితే1066 మెజార్టీ తో తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై గెలుపొందారు.అయితే వైస్ చెర్మన్ ఓసి సామాజిక వర్గానికా లేక బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికా తెలాల్చి ఉంది.గుట్టూరు, దు ద్దెబండ బోయ సామాజిక వర్గానికి చెందిన ఎంపీటీసీ లుకాగా, రాంపురం, శెట్టిపల్లి ఎంపీటీసీ లు ఎస్టీ సామాజిక వ ర్గానికి చెందినవారు. కురుబవాండ్లపల్లి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎంపీటీసీ, కాగా నాగలూరు, మావటూరు కురుబ, ఉప్పర సామాజిక వర్గానికి చెందిన ఎంపీటీసీలు అయితే ఇప్పటికే చైర్మన్ గా బీసీ కురుబ సామాజిక వర్గానికి కేటాయిస్తే, వైస్ చైర్మన్ ఓసికి సామాజిక వర్గానికి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు రాజకీయ వర్గాలు బావిస్తున్నాయి. 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓసీ సామాజిక వర్గం ఓట్లు రాబట్టు కోవాంటే ఆవర్గానికి వైస్ చైర్మన్ కేటాయిస్తే మంచిదని పార్టీ వర్గాలు భావిస్తు న్నట్లు సమాచారం.అయితే అధిష్టానం ఎవరిని ఆదేశిస్తుందో వేసిచూడాల్సిందే.

మండలంలో ఎంపిటిసి అధ్బితిక మెజారిటీ సాధించిన టీడీపీ సోమశేఖర్



సోమందేపల్లి నవంబర్ 9 సీమ వార్త సోమందేపల్లి మండలంలో 3 వ బ్లాక్ టీడీపీ ఎంపిటిసి అభ్యర్థి దేవాంగం రాగా సోమశేఖర్ 960 ఓట్లతో మెజార్టీతో అత్యధిక గెలుపుతో విజయం సాధించారు. తన వైసీపీ సమీప అభ్యర్థి లక్ష్మీదేవి పై ఘనవిజయం సాధించారు. సోమశేఖర్ విజయం సాధించడంతో సర్పంచ్ అభ్యర్థి సీసి హరి, తెదేపా శ్రేణులు పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల రమణ, పలువురు ఎంపీటీసీలు అభినందనలు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు యశోద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినీలు ఎంపిక..

ప్రిన్సిపాల్ అనూప్ కుమార్.



ధర్మవరం నవంబర్ 09 సీమవార్త ; రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ధర్మవరం పట్టణంలోని యశోద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినీలు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ ,డైరెక్టర్ పృథ్వీరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురంలోని జిహెచ్ఎస్ న్యూ టౌన్ పాఠశాలలో నవంబర్ 8వ తేదీన ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 బాలికల వాలీబాల్ పోటీలలో మా పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినీలు రిషితా రెడ్డి ,సత్య సహస్ర ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. అనంతపురం జిల్లా జట్టు తరపున ఈ విద్యార్థినిలు నవంబర్ 11, 12వ తేదీలలో అల్లూరి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. తదుపరి డైరెక్టర్, ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ఆ విద్యార్థినీలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజల తీర్పును గౌరవంగా స్వీకరిస్తున్నా.


:-వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి సల్లా సువర్ణ సూర్యప్రకాష్.





పెనుకొండ నవంబర్ 9 సీమవార్త. ప్రజల తీర్పును గౌరవంగా స్వీకరిస్తున్నానని వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి సల్ల సువర్ణ సూర్యప్రకాష్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. గెలిసినప్పుడు పొంగిపోనని, ఓడినప్పుడు కృంగిపోనన్నారు. పదవులు ముఖ్యం కాదని... ప్రజల అభిమానం, నమ్మకం, ఆదర ముఖ్యమన్నారు. ఈ ప్రయాణం లో నాకు అండగా నిలిచి న ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తమకు ఓటు వేసిన ఓటర్లకు మరియు నియోజక వర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



టి. సుండుపల్లి, నవంబర్ 9సీమ వార్త రాయచోటి పట్టణంలోని రాజీవ్ స్వగృహ కాలనీలో సోమవారం ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డిని రాజంపేట టీడీపీ నియోజకవర్గ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మంగే నాయక్, సుండుపల్లి మండల ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు శివప్రసాద్ నాయుడు (గుట్టు బాబు), మంత్రి శివారెడ్డి, యూనియన్ భాష తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయులు రామలింగారెడ్డి ఆకస్మిక మరణం

యుటిఎఫ్ నాయకులు ప్రగాఢ సంతాపం



ధర్మవరం రూరల్ నవంబర్ 09 సీమ వార్త : ధర్మవరం పట్టణం సుందరయ్య నగరంలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు రామలింగారెడ్డి (62) సోమవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మిక మరణం పట్ల యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులు యూటీఎఫ్ పక్షాన తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామలింగారెడ్డి సోదర సంఘమైన ఏ పి టి ఎఫ్ సంఘ నాయకునిగా 30 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయులకు అనేక సేవలందించిన వ్యక్తి నేడు మరణించడం విచారకరమని యుటిఎఫ్ నాయకులు తెలియజేశారు. ఈయన స్వగ్రామం తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామం అని తెలిపారు. వారి మరణం తీరని లోటు అని తెలిపారు.

ప్రజల నమ్మకమే మా బాధ్యత

-అభివృద్ధే మా లక్ష్యం -- బీటెక్ రవి



పులివెందుల నవంబర్ 9 (సీమ వార్త):పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల్లో, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపి విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు బీటెక్ రవి ధన్యవాదాలు తెలిపారు.ఒక్క అవకాశం ఇవ్వమని అడిగినందుకు పులివెందుల ప్రజలు ఆదరించారని, ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వార్డుల్లోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వైఎస్సార్సీపీకి కంచుకోటగా ఉన్న లింగాల మండలంలో కూడా తెలుగుదేశం పార్టీని గెలిపించి ప్రజలు అండగా నిలిచారన్నారు. ఎర్రబల్లె చెరువుకు నీళ్లు ఇచ్చినందుకు కృతజ్ఞతగా పులివెందుల మండల ప్రజలు పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించారని తెలిపారు. వేంపల్లె జడ్పీటీసీ స్థానంలో పొత్తు కేటాయింపుల వల్ల కార్యకర్తల్లో కాస్త నిరాశ ఏర్పడిందని, ఎన్నికల వేళ తగిన సమయం కేటాయించలేకపోవడం వల్లే అక్కడ అనుకూల ఫలితం రాలేదన్నారు. వేముల మండలంలో భారతి గారి సొంత బంధువు పోటీ చేసినప్పటికీ టీడీపీ కార్యకర్తలు గట్టిగా పోరాడారని, పెద్దజూటూరుకు చెందిన ఒక నాయకుడు సహకరించకపోవడం వల్లే స్వల్ప తేడాతో సీటు చేజారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వైఎస్సార్సీపీ జడ్పీటీసీల్లో కనీసం ఖాతా కూడా తెరవలేకపోయిందని, గత ఐదేళ్ల పాలనలోని అవకతవకలు, లిక్కర్ విధానాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూడా అధికార పార్టీ మద్దతుదారులను గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, పులివెందుల ప్రజలు కూటమికి మద్దతు పలకాలని కోరారు.

కార్తీక మాసంలో ప్రతిరోజూ ఆకాశదీపం

-శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం

-భక్తులకు పండితుల ఆహ్వానం

పులివెందుల నవంబర్ 9 (సీమ వార్త): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో ప్రతిరోజూ ఆకాశదీపం వెలిగించే కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు ఆలయ పండితులు నవీన్ శర్మ తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఆధ్యాత్మిక సంప్రదాయంలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపాన్ని వెలిగించ నున్నట్లు వెల్లడించారు.కార్తీక మాసంలో ప్రతిరోజూ ఆకాశదీపం వెలిగించడం వల్ల ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండటంతో పాటు ప్రజలకు శుభం కలుగుతుందని పండితులు పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిరోజూ సాయంత్రం 5.30 గంటల నుంచి 6.30 గంటల లోపు ఆకాశదీపం వెలిగించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాము లై విజయవంతం చేయాలని నవీన్ శర్మ పిలుపునిచ్చారు.

పార్టీలకు అతీతంగా ప్రజా సేవకు ఎల్లప్పుడూ సిద్ధం

ఓటర్లు చూపించిన అభిమానానికి కృతజ్ఞతుడిని

అడ్వకేట్ సాతర్ల మంజునాథ్



ఓబులదేవరచెరువు (నవంబర్9)సీమవార్త: రాజకీయ పార్టీలకు అతీతంగా స్వతంత్రంగా ప్రజాసేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నట్లు ఓడి చెరువు మండలం వెంకటాపురం కి చెందిన అడ్వకేట్ సాతర్ల మంజునాథ్ పేర్కొన్నారు.ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన సాతర్ల మంజునాథ్ మాట్లాడుతూ...,. జడ్పిటిసి గా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఈ అనుభవం భవిష్యత్తులో ఉపయోగపడుతుందని .....కేవలం ప్రజాసేవ చేయడానికి ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేసినట్లు ఆయన తెలిపారు.అయితే ప్రచార సమయంలో గ్రామాల్లో మహిళలు, వృద్ధులు,ఓటర్లు చూపించిన అభిమానం,ప్రేమ ఎంతో గొప్పగా ఉందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో తాను ఓటమి చవి చూసినప్పటికీ...భవిష్యత్తులో ప్రజలకు సేవ,సహాయం చేసేందుకు ఇకపై తన వంతు కృషి చేస్తానన్నారు.అలాగే ప్రచార సమయంలో సహకరించిన ప్రజలకు ఓటర్లకు ప్రత్యేకంగా ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీటీసీగా గెలుపొందిన శాంతకుమారి దంపతులకు ఘన సన్మానం

...శాలువాలు కప్పి అభినందించిన మాజీ సర్పంచ్ కురుబ తిప్పేస్వామి దంపతులు



డి.హీరేహాల్ (సీమవార్త): డి.హీరేహాల్ మండలంలోని ఒకటవ ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించిన శాంతకుమారి దంపతులను మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు కురుబ తిప్పేస్వామి తన భార్యతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాంతకుమారి దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆదరణతో ఎంపీటీసీగా విజయం సాధించిన శాంతకుమారి ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన శాంతకుమారి దంపతులకు అభినందనలు తెలిపారు..

గాండ్లపెంట మండల పరిషత్ పీఠంపై టీడీపీ పట్టు....



గాండ్లపెంట నవంబర్ 9 సీమ వార్త... మండల పరిషత్ ఎన్నికల్లో ఏడు ఎంపీటీసీ స్థానాలకు గాను టీడీపీ నాలుగు, వైకాపా మూడు స్థానాల్లో విజయం సాధించాయి. టీడీపీ అభ్యర్థులు కటారుపల్లిలో అంజనమ్మ, మల్లమీద పల్లిలో హరిప్రసాద్, చామలగొందిలో ఈశ్వరమ్మ, సోమయాజులపల్లిలో కాంతమ్మ గెలుపొందారు. వైకాపా అభ్యర్థులు వేపరాలలో కవిత, గొడ్డు వెలగలలో రవీంద్ర నాయక్, గాండ్లపెంటలో ముఖిరా బేగం విజయం సాధించారు. గాండ్లపెంట జడ్పీటీసీగా గెలుపొందిన రోహిణి రెడ్డి ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. టీడీపీకి స్పష్టమైన మెజార్టీ రావడంతో ఎంపీపీ పదవి ఆ పార్టీకి దక్కనుంది. మండల అధ్యక్షురాలి పదవి జనరల్ మహిళకు రిజర్వేషన్ కావడంతో కటారుపల్లి ఎంపీటీసీ అంజనమ్మకు అవకాశం దక్కనున్నట్లు నాయకులు భావిస్తున్నారు. 40 ఏళ్లుగా టీడీపీకి అందని కటారుపల్లి ఎంపీటీసీ స్థానాన్ని అంజనమ్మ విజయం సాధించారు. చామలగొందిలో ఈశ్వరమ్మ 13 ఓట్లతో, సోమయాజులపల్లిలో కాంతమ్మ ఆరు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఫోటో... ఎంపీపీ స్థానానికి పోటీపడుతున్న అంజనమ్మ...

జడ్పీటీసీగా విజయం సాధించిన బోయ వన్నూరస్వామికి ఘన సన్మానం

...శాలువా కప్పి, పూలమాల వేసి అభినందించిన మైనార్టీ నాయకుడు ఖాసింపీరా



డి.హీరేహాల్, నవంబర్ 9 (సీమవార్త): డి.హీరేహాల్ మండల జడ్పీటీసీ స్థానంలో కూటమి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన బోయ వన్నూరస్వామిని మైనార్టీ నాయకుడు ఖాసింపీరా మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా బోయ వన్నూరస్వామి నివాసానికి వెళ్లిన ఖాసింపీరా ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. జడ్పీటీసీగా విజయం సాధించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఇరువురు ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు.

టిడిపి నాయకులు జడ్పిటిసి ఎన్నికల కౌంటింగ్ లో కుట్రలు

రీపోలింగ్ చేయాలంటూ జడ్పిటిసివైకాపా అభ్యర్థి హలుకూరు కాంతరాజు డిమాండ్



అమరాపురం నవంబర్ 9 సీమవార్త మడకశిర ఒకేషనల్ కళాశాలలో శనివారం ఉదయం నుండి ఆదివారం ఉదయం 10 గంటల వరకు జరిగిన జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల కౌంటింగ్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కుట్రలు చేసి తనను ఓడించడానికి ప్రయత్నించాలని వైకాపా జడ్పిటిసి అమరాపురం అభ్యర్థి హలుకూరు కాంతరాజు ఆదివారం కౌంటింగ్ కేంద్రం నుండి బాయ్ కాట్ చేసి వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప, సీనియర్ వైకాపా నాయకులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లు రవిశేఖర్ రెడ్డి, వాగేష్ తదితరుల సమక్షంలో ఆదివారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. వైకాపా పార్టీ ఆదిత్యంలో ఉండగా టిడిపి నాయకులు కొన్ని బ్యాలెట్ పేపర్లను కలిపి టిడిపి ఆధిక్యంలో ఉందనిఉందని చూపించారని వైకాపాఅభ్యర్థి ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన కౌంటింగ్ శనివారం ఉదయం 8 గంటల నుండి ఆదివారం ఎనిమిది గంటలైనా కూడా జెడ్పిటిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడంతోపాటు తనను ఓడించాలని లక్ష్యంతో కుట్రలు చేసినట్లు ఆయన ఆరోపించారు. అధికారులు కూడా ఇందుకు సహకరించారని ఈ విషయాన్ని ఎన్నికల ముఖ్య అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని ఉన్నతాధికారులు చొరవ తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండల వైకాపానాయకులు, వైకాపా ఎంపీటీసీ అభ్యర్థులు, విజేత వైకాపా ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మునిసిపాలిటీ, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు విజయవంతం.

ప్రశాంతంగా నిర్వహించిన ఉద్యోగులందరిని అభినందించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్.


రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి.



ధర్మవరం నవంబర్ 9 సీమ వార్త : మునిసిపాలిటీ, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఉద్యోగులందరిని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అభినందించారు. శ్రీ సత్య సాయి జిల్లాలో ఇటీవల పూర్తయిన మునిసిపాలిటీ మరియు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు మరియు సచివాలయ సిబ్బంది అందరిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా ఈ నెలలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు కూడా సర్వసన్నద్ధంగా ఉండి గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

అల్లిపురం మాధవయ్య తాత మఠాన్ని దర్శించుకున్న కాపు రామచంద్రారెడ్డి

...బీజేపీ నాయకులు, ప్రముఖులతో కలిసి ప్రత్యేక పూజలు.. తాత ఆశీస్సులు పొందిన రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు



డి.హీరేహాల్, నవంబర్ 9 (సీమవార్త): బళ్లారి పట్టణంలోని అల్లిపురంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ మాధవయ్య తాత మఠాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తాత ఆశీస్సులు పొందారు. భక్తిశ్రద్ధలతో మఠంలో ప్రార్థనలు చేసి ఆధ్యాత్మికంగా కొంతసేపు గడిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఉన్న బీజేపీ నాయకులు, మిత్రులు, ప్రముఖులతో కలిసి మఠం విశిష్టత గురించి ముచ్చటించారు. అల్లిపురం మాధవయ్య తాత మఠాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, బోర్వేల్ నాగిరెడ్డి, ప్రముఖులు సంగనకల్ బసవరాజు, నేపాక్షప్ప, తిమ్మలాపురం బసవరాజు, అమరేష్, మైనార్టీ నాయకులు కాసిం పీరా, లేపాక్షి గౌడ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన మున్సిపల్ చైర్మన్ గుండుమల శారద రాధాకృష్ణను సన్మానించిన ఎంపిటిసి



మడకశిర నవంబర్ 9 సీమ వార్త పట్టణంలో నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన గుండుమల శారద రాధాకృష్ణను సోమవారం ఎంపీటీసీ కనక లక్ష్మీ రాజన్న ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ పరిధిలోని ఆగలి మండలం హళ్లి కేర నూతన ఎంపీటీసీగా కనక లక్ష్మీ రాజన్న మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఎంపీటీసీగా ఎన్నికైన కనక లక్ష్మీ రాజన్న సోమవారం మున్సిపల్ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గురునాథ్, ముత్తేపల్లి రఘు, గురునాథ్ తదితరులు ఉన్నారు.

ఎంపీటీసీలకు శుభాకాంక్షలు వెల్లువలి



ముదిగుబ్బ, నవంబర్ 9 సీమ వార్త ముదిగుబ్బ మండలంలోని 17 ఎంపీటీసీ స్థానాలకు గాను 8 స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడంతో ఆదివారం పార్టీ శ్రేణుల్లో సంబరాలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ముదిగుబ్బలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విజయం సాధించిన ఎంపీటీసీలను కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 30 సంవత్సరాల తర్వాత మండలంలో తెలుగుదేశం పార్టీకి ఎంపీపీ పదవి దక్కనుండటంతో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్, ముదిగుబ్బ ఎంపీటీసీ-1 తుమ్మల నాయుడు, బీజేపీ మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, పతి రెడ్డి, చల్లా రమేష్, గడ్డం ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు

ముదిగుబ్బ జడ్పీటీసీ సభ్యుడు సానే రంజిత్ రెడ్డి



ముదిగుబ్బ నవంబర్ 9 సీమ వార్త ముదిగుబ్బ మండలంలో జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను అఖండ మెజారిటీతో గెలిపించిన మండల ప్రజలకు జడ్పీటీసీ సభ్యుడు సానే రంజిత్ రెడ్డి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన విజయానికి సహకరించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జింకలతో పాటు అన్ని వన్యప్రాణులను కాపాడండి.. అధికారులను కోరుతున్న ప్రజలు


వన్యప్రాణులకు రక్షణ కల్పించి, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



బొమ్మనహాల్, నవంబర్ 9 (సీమవార్త): బొమ్మనహళ్లి మండలంలో ప్రకృతి ఒడిలో స్వేచ్ఛగా సంచరిస్తున్న జింకల గుంపుతో పాటు అడవుల్లో నివసించే అన్ని వన్యప్రాణులను కాపాడాలని ప్రజలు అటవీశాఖ అధికారులను కోరుతున్నారు. ఇటీవల పెద్ద సంఖ్యలో జింకలు గుంపులుగా సంచరిస్తున్న దృశ్యాలు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్నాయి. అయితే వన్యప్రాణులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా అధికారులు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. జింకలు, నెమళ్లు, కుందేళ్లు తదితర వన్యప్రాణులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఆహారం కోసం జనావాసాల్లోకి వచ్చినప్పుడు వేటగాళ్ల బారిన పడకుండా నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అలాగే అక్రమ వేటను అరికట్టి, వన్యప్రాణుల సంచార ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టాలని, జంతువులకు హాని కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఫ్యాక్షన్ కి తిరిగి ఊపిరులూదుతున్న కూటమి ప్రభుత్వం.

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ధర్మవరం నవంబర్ 9 సీమ వార్త: గత వైయస్సార్సీపి ప్రభుత్వంలో కనుమరుగైపోయిన ఫ్యాక్షన్ రాజకీయాలకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం నేడు తిరిగి ఊపిరులూదుతున్నది అని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తీరు గురించి మాట్లాడుతూ, ఆయన సోమవారం ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామాలలోని ప్రజలు గత ప్రభుత్వాల కృషి వల్ల, కొన్ని సంవత్సరాలుగా ఫ్యాక్షన్ మహమ్మారి నుండి బయటపడి ప్రస్తుతం ప్రశాంతంగా ఉండే పరిస్థితి నుండి తిరిగి ఆ కుటుంబాలు భయపడే విధంగా పోలీసు వారిచే అక్రమ కేసులను ప్రభుత్వ పెద్దలు బనాయిస్తున్నారని వారు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం తన తండ్రి కూడా ఇలాంటి పరిస్థితుల్లోనే బడి చదువు మానేసి ఫ్యాక్షన్ వైపు మళ్ళి తన ప్రాణాలను కోల్పోయారని మళ్లీ ఇలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రాకూడదు అనే తాను ఎల్లప్పుడూ కోరుకుంటానని, ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

బొమ్మనహాల్ జడ్పీటీసీగా కొత్తపల్లి మహేంద్రకు గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేత



బొమ్మనహాల్, నవంబర్ 9 (సీమవార్త): అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) చేతుల మీదుగా బొమ్మనహాల్ మండల జడ్పీటీసీగా ఎన్నికైన శ్రీ కొత్తపల్లి మహేంద్ర గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా కొత్తపల్లి మహేంద్ర మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, ప్రేమాభిమానాలు చూపించి, ఆశీర్వదించి గెలిపించిన బొమ్మనహాల్ మండల ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన ప్రతి గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు, యువతకు, మహిళలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ బొమ్మనహాల్ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతానని తెలిపారు.

పుట్టపర్తిలో కూటమి సునామీ.. జడ్పీటీసీ పీఠం కైవసం

2597 ఓట్ల భారీ మెజారిటీతో చిలకం మధుసూదన్ రెడ్డి సంచలన విజయం


ప్రజా ఆశీర్వాదంతోనే గెలిచానన్న జనసేన సైనికుడు



పుట్టపర్తి, నవంబర్ 09 (సీమవార్త బ్యూరో) : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండల జడ్పీటీసీ ఎన్నికలో కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి 2597 ఓట్ల భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారు. ఈ భారీ విజయంతో పుట్టపర్తి మండలంలో కూటమి హవా మరోసారి ఘనంగా రుజువైంది. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, అమూల్యమైన ఓట్లతో ఆశీర్వదించిన పుట్టపర్తి మండల ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయానికి కృషి చేసిన పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ రెడ్డికి మరియు జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, యువతకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా అండగా నిలిచి, సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పుట్టపర్తి మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చి మరోసారి ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత నిర్వహణే ధ్యేయం.

డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు.



ధర్మవరం నవంబర్ 9 సీమ వార్త; రెండవ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు--2026 నిర్వహణయే మా ధ్యేయము అని డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సోమవారం కలెక్టర్ సమావేశము, వారి ఆదేశాల మేరకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించు విధముగా సూచనలు జారీ చేసి ఉన్నారు.శిక్షణ పొందిన డివిజన్ల వారీగా వారి పరిధిలో మండలాలకు స్టేజ్ ఆర్వోలు, పివోలకు, ఏపీఓలకు, జోనల్ ఆఫీసర్లకు, రూటు ఆఫీసర్లకు లకు శిక్షణ తరగతులు నిర్వహించవలసిందిగా నిర్దేశించి ఉన్నారు అని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధివిధానాలు , సాంకేతిక అంశాలపై శిక్షకులకు స్పష్టమైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు..సదరు శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై కులంకషంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలు పత్రికాముఖంగా తెలియజేస్తామని తెలిపారు.

ఉర్దూ హైస్కూల్ లో.... అల్లామా మహమ్మద్ ఇక్బాల్ జయంతి వేడుకలు.



గోరంట్ల, నవంబర్ 9 సీమ వార్త. డాక్టర్ అల్లామా మహమ్మద్ ఇక్బాల్ జయంతి ని పురస్కరించుకు ని గోరంట్ల పట్టణం లోని జె.పి.హెచ్.ఎస్ ఉర్దూ పాఠశాలలో 'ప్రపంచ ఉర్దూ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ఉర్దూ భాషా గొప్పతనాన్ని చాటిచెప్పారు.పాఠశాల ప్రధానో పాధ్యాయులు పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు తమ మాతృభాషతో పాటు ఉర్దూ భాషా సంస్కృతిని, గొప్ప సాహిత్యాన్ని ప్రతి ఒక్కరూ అభ్యసించాలని, భాషా పరిజ్ఞానం మనిషికి సంస్కారాన్ని ఇస్తుందని విద్యార్థులకు హితవు పలికారు.ఈ శుభసందర్భంగా పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయులు శ్రీ కె. ఫైరోజ్ అహ్మద్ పర్యవేక్షణలో విద్యార్థులు అల్లామా మహమ్మద్ ఇక్బాల్ జీవిత చరిత్ర, ఆయన అందించిన సాహిత్య సేవలు, మరియు ఉర్దూ భాషాభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషిని వివరిస్తూ అద్భుతమైన ప్రసంగాలు చేశారు. ప్రత్యేకించి, ఇక్బాల్ రచించిన ప్రఖ్యాత దేశభక్తి గీతం "సారే జహాసె అచ్చా హిందుస్తాన్ హమారా" దేశభక్తి భావాలను ప్రతిబింబిస్తూ అందరినీ ఆకట్టుకుంది. ఉర్దూ భాష కేవలం ఒక మాధ్యమం కాదని, అది గంగ-జమునా తెహజీబ్ (సంస్కృతి)కి ప్రతీక అని వక్తలు కొనియాడారు. ప్రత్యేక సన్మాన కార్యక్రమం పాఠశాలలో ఉర్దూ భాషాభివృద్ధికి, విద్యార్థులలో సాహిత్య స్పృహ పెంపొందించ డానికి విశేష కృషి చేస్తున్న ఉర్దూ ఉపాధ్యాయులు శ్రీ కె. ఫైరోజ్ అహ్మద్ ని పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఎస్.ఎం.సి. చైర్మన్ మరియు తోటి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి, శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ (ఎస్ ఎం సీ) చైర్మన్ ఇలియాజ్ అహ్మద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉపాధ్యాయులు అందించే మార్గదర్శ కత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు ఆరిఫ్ అలీ మసీవుల్లా, సయ్యద్ బాషా, అల్లా బకాష్, ప్రతిభ, రుబీనా, సుగుణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయడంలో సహకరించారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను ముగించారు.

శాంతి ఆనంద ఎడ్యుకేషన్ సొసైటీతో... బెస్ట్ ఒప్పందం.





గోరంట్ల నవంబర్ 9 సీమ వార్త. విద్యాపరమైన సహకారాన్ని బలోపేతం చేయడానికి మరియు విద్యా, సంస్థాగత అభివృద్ధిని ప్రోత్సహించడానికి, భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ (బెస్ట్ఐయూ), ఆంధ్రప్రదేశ్, శ్రీ సత్యసాయి జిల్లా, ముడిగుబ్బకు చెందిన శాంతి ఆనంద ఎడ్యుకేషన్ సొసైటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.పరస్పర సహకారం మరియు ఉమ్మడి కార్యక్రమాలను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా, బెస్ట్ఐయూ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగజ్యోతి కోరిపెల్ల మరియు శాంతి ఆనంద ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ చంద్ర మోహన్ మధ్య ఈ అవగాహన ఒప్పందం లాంఛనంగా మార్పిడి చేయబడింది.బెస్ట్ఐయూ ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్ మరియు ఛైర్మన్ శ్రీ భరత్ లాల్ మీనా, ఈ భాగస్వామ్యాన్ని విజయవంతంగా నెలకొల్పడంలో ఇరు బృందాల కృషిని అభినందించారు. అలాగే విద్యా అవకాశాలను మరియు సంస్థాగత విస్తరణను పెంచడంలో ఇటువంటి సహకారాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. డీన్ అకాడమిక్స్ డాక్టర్ రామ్‌గోపాల్ మోపురి, హెడ్ మాస్టర్ శ్రీ రాజశేఖర్, అంతర్జాతీయ ప్రతినిధులు హెల్గా, ఫ్రాన్సిస్కా, శ్రీ హెర్బర్ట్ మరియు ఇవాంకలతో కలిసి అవగాహన ఒప్పందం సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సహకారం, అర్థవంతమైన సంస్థాగత భాగస్వామ్యాలను నిర్మించడం, విద్యాపరమైన నిమగ్నతను బలోపేతం చేయడం మరియు ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి దోహదపడటం పట్ల బెస్ట్ఐయూ యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.

....-గ్రామీణుల్లో చైతన్యం తీసుకురావాలి.

....-న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవంలో అదనపు జిల్లా జడ్జి.



హిందూపురం: నవంబర్ 9 సీమ వార్త. మనిషి పుట్టుక నుండి మరణం వరకు ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని, ప్రతి ఒక్కరూ అదనపు జిల్లా జడ్జి వి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్నపాటి సమస్యలకు న్యాయస్థానాలు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురికాకుండా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు న్యాయసేవాధికార సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ న్యాయసేవాధికార సంస్థ ద్వారా చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు అర్హత ఉన్న వారందరికీ న్యాయ సహాయం అందించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం ద్వారా ఇరు వర్గాలతో సామరస్యంగా చర్చించి కేసులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దీనివల్ల న్యాయవాదులకు ఎలాంటి నష్టం ఉండదని, వీటిపై కక్షిదారులకు సైతం అవగాహన కల్పించాలన్నారు. సామాజిక సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను కూడా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందనిబు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పారా లీగల్ వాలంటీర్లు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తరచూ సమావేశాలను ఏర్పాటు చేసి చట్టాలు, న్యాయ సంబంధ విషయాలపై చర్చించి చైతన్యం తీసుకురావాలని న్యాయమూర్తి సూచించారు. పారా లీగల్ వాలంటీర్లకు న్యాయవాదుల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్‌తో ఇప్పటికే ఎన్నో సామాజిక సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. అలాంటి వాటిపై న్యాయవాదులు కూడా దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంత గోపాలకృష్ణ, ఏజిపి రామచంద్రప్ప, న్యాయవాదులు రాజశేఖర్, సిద్దు, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిటాల ఇలాఖా లో... 100% స్ట్రైక్ రేట్..!"

-మొదటిపేజీ తరువాయి

కనగానపల్లి-01, చెన్నేకొత్తపల్లి-01 ఎంపీటీసీ స్థానాలు మినహా మిగిలిన అన్ని చోట్లా ఘన విజయం సాధించింది. కూటమి సాధించిన ఈ అఖండ విజయంపై స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయం సాధించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు పెద్ద ఎత్తున అనంతపురం, వెంకటాపురంలోని పరిటాల నివాసాలకు తరలివచ్చి ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులందరికీ శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరిటాల సునీత, శ్రీరామ్ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తూ.. ఈ విజయం నియోజకవర్గ ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ బాధ్యతాయుతంగా, నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

పాఠశాలను సందర్శించిన మండలవిద్యాశాఖ అధికారి



మడకశిర నవంబర్ 9 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని రోళ్ల మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు జరుగుచున్న ఎస్ ఏ వన్ పరీక్షలను మండలవిద్యాశాఖ అధికారి మోహన్, ఎస్ ఎల్ ఏ దస్తగిరి సోమవారం పరిశీలించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు యంజారప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మన వార్డు మన పరిశుభ్రత.. 13వ వార్డులో కౌన్సిలర్ పర్యటన!



తాడిపత్రి నవంబర్ 9 సాయంకాలం:లిసోమవారం 13వ వార్డులో కౌన్సిలర్ ఎం. రంగనాథ్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరిగి అండర్ డ్రైనేజీ, వీధి లైట్లు, మంచినీటి సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మన వార్డు మన పరిశుభ్రత కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరు చేసి మున్సిపాలిటీ సిబ్బంది వచ్చే సమయానికి చెత్తను అందజేయాలని ప్రజలను కోరారు. చెత్తను రోడ్లపై, డ్రైనేజీల్లో వేయవద్దని సూచించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రంగనాథ్ రెడ్డి మాట్లాడుతూ, "వార్డును పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలందరూ సహకరిస్తేనే మన వార్డు ఆదర్శ వార్డుగా మారుతుంది" అని తెలిపారు. కౌన్సిలర్ పర్యటనతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వార్డులో సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

జడ్పీటీసీ వన్నురస్వామికి కాపు రామచంద్రారెడ్డి అభినందనలు

.... మండల అభివృద్ధికి కృషి చేయాలి: కాపు రామచంద్రారెడ్డి



డి.హీరేహాల్ (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో డి.హీరేహాల్ మండలం ఉమ్మడి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన ఎం. వన్నురస్వామి రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు, రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయం సాధించిన వన్నురస్వామిని కాపు రామచంద్రారెడ్డి హృదయపూర్వకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యంగా మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు రాళ్ల తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, గొల్ల సురేశ్,వెంకటేష్, మైనారిటీ నాయకుడు ఖాసిం పీరా, అభిమానులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పురం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పదవి....దళితులకు కేటాయించాలి.

.....: దళిత సంఘాలు డిమాండ్.



హిందూపురం: నవంబర్ 9 సీమ వార్త. హిందూపురం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పదవి దళితులకు కేటాయించాలని న్యాయవాది, ఎం.ఎస్.ఎఫ్ చౌలూరు రవి కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా హిందూపురం ప్రెస్ క్లబ్ లో దళిత సంఘాల నాయకు లు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు దళితులకు ఏ పదవిలో కూడా అవకాశం కల్పించలేదని వాపోయారనీ చెప్పారు. నియోజకవర్గంలో వేలాదిమంది దళితులు ఉన్నప్పటికీ ఉన్నతమైన రాజకీయ పదవులు ఏమాత్రం లేవని పేర్కొన్నారు. ప్రతి రాజకీయ పార్టీ దళితులను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్న తప్ప రాజకీయ రంగంలో ఏమాత్రం గుర్తించడం లేదని హిందూపూర్ మున్సిపాలిటీ ఏర్పడి వందేళ్లు అవుతున్నప్పటికీ ఇంతవరకు దళితులకు సరైన ప్రాధాన్యత లేదని వాపోయారు. కనీసం ఇప్పుడైనా ఎమ్మెల్యే బాలకృష్ణ స్పందించి వైస్ చైర్మన్ పదవి దళితులకుఅవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో దళితనాయకులు మోహన్ బాబు, బ్రిటిష్ మూర్తి, నరసిమ్మూర్తి,జానీ,గంగరాజు,కల్లూరు గంగాధర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి రైతు మృతి

...భార్య మందలించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య.. కేసు నమోదు



డి.హీరేహాల్, నవంబర్ 9 (సీమవార్త): మండల కేంద్రానికి చెందిన గొర్ల ఆంజనేయ (56) అనే రైతు పురుగుల మందు తాగి మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది. డి.హీరేహాల్ ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. గొర్ల ఆంజనేయ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఆయనకు భార్య లక్ష్మితో పాటు ముగ్గురు కుమారులు ఉన్నారు. గత కొన్నేళ్లుగా మద్యానికి అలవాటు పడిన ఆంజనేయను కుటుంబ సభ్యులు పలుమార్లు మందలించినప్పటికీ మద్యం సేవించడం మానుకోలేదు. ఈ క్రమంలో సోమవారం ఉదయం భార్య లక్ష్మితో కలిసి పొలానికి వెళ్లిన ఆంజనేయ మద్యం సేవించాడు. మద్యం తాగడం మానుకోవాలని భార్య మందలించడంతో మనస్తాపానికి గురైన ఆంజనేయ పురుగుల మందు తాగాడు. ఈ విషయాన్ని గమనించిన భార్య లక్ష్మి గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకుని ఆయనను చికిత్స నిమిత్తం బళ్లారి ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆంజనేయ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు.

శుభ కార్యక్రమానికి హాజరైన వైకాపా నాయకులు



మడకశిర నవంబర్ 9 సీమ వార్త మండల పరిధిలోని జిల్లాడుగుంట గ్రామంలో వై. బి హళ్లి వైస్సార్సీపీ పంచాయతీ ప్రధాన కా ర్యదర్శి హెచ్ సుదర్శన్ ఇంటిలో జరిగిన ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషన్ రెడ్డి, సీనియర్ నాయకులు దొడ్డయ్య, ఎం ఎల్ విశ్వనాథ్ పాతికుంటమూర్తి కార్యకర్తలు పాల్గొన్నారు.ం


హిందూపురం ఎంపీ బి కె పార్థసారథి ని సన్మానించిన నూతన ఎంపీటీసీ



మడకశిర నవంబర్ 9 సీమ వార్త హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మాజీ ఎంపీపీ రొద్దం నరసింహులు ని సోమవారం రొద్దం మండలం మరువ పల్లి గ్రామం లో మర్యాద పూర్వకంగా కలిసిన గౌడనహళ్ళి ఎంపీటీసీ పి ఆర్ అనురాధ , గౌడనహళ్ళి, జమ్మాని పల్లి ,తురకవాండ్ల పల్లి, కూటమి నాయకులు అందరూ కలిసి ఎంపీ బికే పార్థసారథి ని సన్మానించడం జరిగింది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీగా మురళి అనురాధ విజయం సాధించడంతో ఎంపీ పార్థసారథిని కలిసి సన్మానించడం జరిగిందన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా కౌంటింగ్ జరిగితే వైకాపా నిరాదరణ ఆరోపణలు

టిడిపి జెడ్పిటిసి, సీనియర్ నాయకులు



అమరాపురం నవంబర్ 9 సీమ వార్త మడకశిర ఒకేషనల్ కళాశాలలో జరిగిన అమరాపురం ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల కౌంటింగ్ ప్రజాస్వామ్యబద్ధంగా జరిగితే ఓటమి భయంతో వైకాపా జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజు, వైకాపా నాయకులు నిరాధారమైన ఆరోపణలతో ప్రజలను తప్పుదారిపట్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు అమరాపురం జడ్పిటిసిగా ఎంపికైన శివరుద్రప్ప, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జయకుమార్ లు ఆరోపించారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు వారు పేర్కొన్నారు. అదే కౌంటింగ్ కేంద్రంలో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో కొందరు వైకాపా అభ్యర్థులు విజయం సాధించారని అదేవిధంగా ప్రారంభంలో వైకాపా జడ్పిటిసి అభ్యర్థికి మెజార్టీ వచ్చినట్లు వారు పేర్కొన్నారు. రాను రాను వైకాపా అభ్యర్థికి మెజార్టీ తగ్గి, టిడిపి అభ్యర్థికి మెజారిటీ రావడంతో ఓటమి జీర్ణించుకోలేక విద్యుత్తు పోయిందని, బ్యాలెట్ పేపర్లను మార్పులు చేస్తున్నారని వివిధ కారణాలతో కౌంటింగ్ కేంద్రం నుండి బయటికి వెళ్లి ధర్నాకు పూనుకొని అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ప్రజా తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన కౌంటింగ్ నందు అనేకమంది సీనియర్ నాయకులు ఓటమి చెందిన కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలిపి వెళ్లిన సంఘటనలు అక్కడ జరిగాయని వారు గుర్తు చేశారు. అనవసరంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లపై, అధికారులపై మోపడం భావ్యం కాదని ఇలాంటి సత్య ఆరోపణలను ప్రజలు కూడా క్షమించరని హుందాతనంగా ప్రజాక్షేత్రంలో ఉండాలని ఈ సందర్భంగా హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, అమరాపురం ఎంపీటీసీ నాగరాజ్, నియోజకవర్గబీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్,సీనియర్ నాయకులు విశ్వేశ్వర, మద్దనకుంట రఘు, కేఎన్ఎం శివకుమార్ యాదవ్, బిఎస్ నాగరాజ్, గురు సిద్ధప్ప, దాదా పీర్, మాజీ సర్పంచులు చంద్రశేఖర్ గౌడ్,లోకేష్, శివకుమార్,శకునప్ప, చెన్నప్ప, నారాయణ, ఎంపీటీసీలు రాఘవేంద్ర, రంగమ్మ, కించప్ప, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

"పరిషత్" పాలన తో గ్రామీణ ప్రగతికి శ్రీకారం.

..... శివరాం ఫౌండేషన్ చైర్మన్, పారిశ్రామికవేత్త.... సోమశేఖర్ శర్మ అభిప్రాయం.



గోరంట్ల నవంబర్ 09 సీమ వార్త ఈ జిల్లా పరిషత్ ఎన్నికల ద్వారా గ్రామీణ ప్రగతి పథకానికి, ప్రజల వద్దకు పాలన పునర్నిర్మాణ ప్రక్రియకు శ్రీకారం చుట్టబడింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను, నిధులతో మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లడానికి ఒక మార్గం ఏర్పడింది.ఎన్నికలు ఎలా జరిగాయి అన్నది ఇక అప్రస్తుతం.కదిలే జగన్నాథ రథ చక్రాలకు కదలిక వచ్చింది. భారత రాజచిహ్నంలో గల చక్రానికి ఉన్న 24 ఆకులు ప్రజాస్వామ్యంలో ఎన్నిక కాబడ్డ ప్రతి ప్రజా ప్రతినిధి పనితనాన్ని, ప్రజాసేవను 24 గంటలూ పర్యవేక్షిస్తుంది. అందుకే ఆ ధర్మచక్రాన్ని మన రాజముద్రలో పొందుపరిచారు పెద్దలు. ఇది ఒక సంకేతం కాదు, ఒక దిక్సూచి.ఎన్నికలు ముగిశాయి. ఉత్సాహంతో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు క్షేత్రస్థాయిలో ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే అవకాశం వచ్చింది.దీన్ని పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేసి ముందుకు తీసుకెళ్లాల్సిన సమయం ఆసన్నమైంది.ఇక పక్షం రోజుల పంచాయితీ ఎన్నికల తరువాత పాలన యంత్రాంగం, పరిపాలన సౌలభ్యం అందరికీ అందుబాటులోకి వస్తుంది. పదవులను ఒక అధికార కేంద్రంగానే కాదు, ప్రజా సమస్యలపై నిరంతర పర్యవేక్షణ, వాటి పరిష్కారం కోసం కృషి చేయడం ముఖ్యం. 1950 దశకం నుండి భారతావని గ్రామీణాభివృద్ధికి పనిచేస్తున్నా ఇంకా ఎన్నో సమస్యలు అలాగే ఉన్నాయి. వాటి పరిష్కారానికి ఎన్నో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అమలు అవుతున్నాయి.ఇటీవల ప్రపంచ బ్యాంకు ప్రకటించిన విధంగా భారత్‌లో 50 కోట్ల నిరుపేదలు దారిద్ర్య రేఖకు బయటకు వచ్చినట్లుగా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇది శుభపరిణామం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గురిపెట్టిన లక్ష్యం 2047. ప్రస్తుత ప్రపంచ దేశాల అభివృద్ధి దిక్సూచికి ఇది ఆమడ దూరం, ఇది ఒక అసమాధానమైన ప్రశ్న. ఎందుకంటే భారత్ 2037 కే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మొదటి లేదా రెండో స్థానానికి చేరుకునే అవకాశం ఉన్నది. ఇది అవసరం కూడా.ప్రపంచ దేశాల్లో, అందులో పనిచేస్తున్న 35 ఏళ్ల దాటిన యువత ఏఐ లాంటి విప్లవాత్మక టెక్నాలజీ ఉపయోగంతో సుమారు రెండు మిలియన్ మంది భారతీయులు నిరుద్యోగులుగా మారుతున్నారు. ఇది ఆర్థిక వ్యవస్థకు పెద్ద అగాధం. 2047 విషన్‌ను లక్ష్యంగా పెట్టుకుంటే వీరిలో చాలామంది యువత 60 ఏళ్లకు పైబడి ఉండి, సమర్థవంతమైన అభివృద్ధి తయారీలో పాలుపంచుకోలేని పరిస్థితి నెలకొంటుంది.ఉచితాల ప్రభావం, కూలీల కొరత వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పనిచేయగల రైతులు అనధికృత క్రాప్ హాలిడే ప్రకటించడం, ఆహారోత్పత్తి తిరోగమనం, దీనికి తోడు వర్షాభావ పరిస్థితులు, తుఫానుల బీభత్సం కారణంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కుదేలై బియ్యం ధర రూ. 100.00 కిలో చేరే పరిస్థితి ఉన్నది.దీన్ని జయించాలంటే వ్యవసాయంపై ఎన్నిక కాబడ్డ ప్రజా ప్రతినిధులు అధిక సాగుబడికి మద్దతు ఇవ్వాలి. పంతపెట్టకనే రైతు భరోసా తీసుకునే వారిని గుర్తించి వారిని తొలగించాలి. గ్రామీణ ఉపాధి పథకంలో జరుగుతున్న అవకతవకలు అంటే పొద్దున పోయి ఫోటో తీసుకొని పనిని యంత్రాలకు అప్పగించి, పది తరువాత వేరే కూలీ చేసే విధానాన్ని రద్దు చేయాలి. కేవలం పార్టీ కార్యకర్తలకు పనులు అప్పగించే విధానానికి స్వస్తి పలికి, నిజంగా పనిచేయగల వారికి మాత్రమే ప్రభుత్వ నిధులతో అమలుచేసే పథకాలు, పనులను అప్పగించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలి.ప్రతిపక్షమే లేనప్పుడు వారిపై మాట్లాడడం కంటే అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. జగన్నాథ రథ చక్రాలు తిరుగుతూనే ఉంటాయి. ఎప్పుడూ మనమే అధికారంలో ఉంటామన్న భరోసా లేదు. ఇది ప్రజాతంత్ర వ్యవస్థ.గత ఎన్నికల్లో జరిగిన విధానాలకు ఇప్పటి ఎన్నికలు దరిదాపు పునరావృతం. లక్ష్యాలు వేరు. ప్రతిపక్ష హోదా లేకున్నా ఈ ఎన్నికల్లో పాల్గొనటం అభినందనీయం. గెలుపోటములు సహజం. గెలిచినవారు ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా బాధ్యతతో తమ తమ కార్యక్షేత్రంలో నిబద్ధతగా, రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తూ వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించాలని కోరుకుందాం.

చిలకం గెలుపుతో....

పుట్టపర్తి గడ్డపై మళ్లీ కూటమి హవా



-మొదటిపేజీ తరువాయి

పుట్టపర్తిలో కూటమికి ఇది రెండోసారి వచ్చిన ఘనవిజయం. ఇంతకు ముందు జరిగిన పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికలలో మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కూడా కూటమి దక్కించుకుంది. ఆ చైర్మన్ కూడా జనసేన అభ్యర్థే కావడం విశేషం. తరువాత జరిగిన మండలం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో కూడా కూటమి ఘనవిజయం సాధించింది. అన్ని ఎంపీటీసీ స్థానాలను తెలుగుదేశం కైవసం చేసుకుంది. కూటమిలో భాగంగా ఇచ్చిన జడ్పీటీసీ స్థానాన్ని జనసేన అభ్యర్థి చిలకం మధుసూదన్ రెడ్డి గెలుపొందారు. దీంతో మరోసారి పుట్టపర్తి గడ్డపై కూటమి జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. ఈ విజయం తన ఒక్కడి విజయం కాదన్నారు. ఇది పుట్టపర్తి మండల ప్రజల విజయమని చెప్పారు. ఇది కూటమి సుపరిపాలనకు ప్రజలు వేసిన జయముద్ర అన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిల సహకారంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జన సైనికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం..

ఒకరు స్పాట్‌లో మృతి

రెండు భైకులు ఎదురెదురుగా ఢీ..

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

మృతుడు కడప జిల్లా బి.కోడూరు మండలానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

167బీ జాతీయ రహదారిపై ఉప్పలపాడు స్టేజి వద్ద ప్రమాదం

సీఎస్‌పురం : ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సీఎస్‌పురం మండలం ఉప్పలపాడు స్టేజి సమీపంలోని మైదుకూరు?సింగరాయకొండ 167బీ జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.కడప జిల్లా బి.కోడూరు మండలం హైత్రంపేటకు చెందిన 23 ఏళ్ల కొండా వెంకటసుబ్బారెడ్డి ఈ ప్రమాదంలో స్పాట్‌లోనే మృతిచెందారు. ఇటీవలే సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరిన వెంకటసుబ్బారెడ్డి వివాహితుడు కావడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

అమరాపురం జెడ్పిటిసి, ఎంపీటీసీ విజేతలు వీరే
































10 స్థానాల్లో టిడిపి,6 స్థానాల్లో వైకాపా

జడ్పిటిసి ని కైవసం చేసుకున్న టిడిపి

అమరాపురం నవంబర్ 9 సీమవార్త అమరాపురం మండల జిల్లా పరిషత్, మండల పరిషత్తు స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపును శనివారం ఉదయం 9 గంటలనుండి ఆదివారం ఉదయం 10 గంటల వరకు మడకశిర ఒకేషనల్ కళాశాలలో మడకశిర ఆర్డీవో నాగలక్ష్మి పర్యవేక్షణలో అమరాపురం మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హపిజుల్లా, ఎంపీడీవో రామారావుల సమక్షంలో నిర్వహించారు. అమరాపురం జడ్పిటిసి ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా సాగింది. అమరాపురం టిడిపి జెడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్ప, సమీప ప్రత్యర్థి వైకాపా జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజుపై1397 ఓట్లతో విజయం సాధించారు. 16 ఎంపీటీసీ స్థానాలు ఉండగా విజేతలుగా నిలిచిన అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉంది.వి. అగ్రహారం ఎంపిటిసిగా కళ్యాణమ్మ సమీప వైకాపా అభ్యర్థి మోహన్ పై378 ఓట్లు, ఆలదపల్లి ఎంపీటీసీగా టిడిపి రామకృష్ణప్ప, తన సమీప ప్రత్యర్థి వైకాపా వీరనాగప్ప పై 41 ఓట్లు, అమరాపురం 1 ఎంపీటీసీగా టిడిపి రాఘవేంద్ర, తన సమీప ప్రత్యర్థి వైకాపా గాధీరప్పపై211 ఓట్లు, అమరాపురం 2 ఎంపీటీసీగా టిడిపి ఎం నాగరాజు, తన సమీప ప్రత్యర్థి వైకాపా తిప్పే స్వామి పై 454 ఓట్లు, బసవనపల్లి ఎంపీటీసీగా టిడిపి నాగమణి, తన సమీప ప్రత్యర్థి వైకాపా హనుమక్క పై49 ఓట్లు, హాలుకూరు 1 ఎంపీటీసీగా వైకాపా అనిత, తన సమీప ప్రత్యర్థి టిడిపి ప్రభావతి పై 282 ఓట్లు, హాలుకూరు 2 ఎంపీటీసీగా వైకాపా ఈ రాజేష్, తన సమీప ప్రత్యర్థి టిడిపి ఆనందకుమార్ పై 34 ఓట్లు, హేమావతి 1 ఎంపీటీసీగా టిడిపి జలజాక్షి, తన సమీప ప్రత్యర్థి వైకాపా సుమిత్ర పై394 ఓట్లు, హేమవతి 2 ఎంపీటీసీగా వనజ, తన సమీప ప్రత్యర్థి వైకాపా ఉమాదేవి పై 136 ఓట్లు, హేమావతి 3 ఎంపీటీసీగా వైకాపా శ్రీనివాస్, తన సమీప ప్రత్యర్థి టిడిపి నారాయణ పై 80 ఓట్లు, కేశివరం ఎంపిటిసి గా టిడిపి ఈడిగ తిమ్మక్క, తన సమీప ప్రత్యర్థి వైకాపా తిమ్మాజమ్మ పై 175 ఓట్లు, మద్దనకుంట ఎంపీటీసీగా వైకాపా ఎం రమ్య, తన సమీప ప్రత్యర్థి టిడిపి ప్రమీలమ్మ పై 41 ఓట్లు, నిద్ర గట్ట ఎంపీటీసీగా టిడిపి రంగమ్మ, తన సమీప ప్రత్యర్థి వైకాపా దయానంద్ పై 155 ఓట్లు, తమ్మడేపల్లి 1 ఎంపీటీసీగా వైకాపా సునీతమ్మ, తన సమీప ప్రత్యర్థి టిడిపి త్రివేణి పై 63 ఓట్లు, తమ్మడేపల్లి 2 ఎంపీటీసీగా వైకాపా ఎం గంగమ్మ, తన సమీప ప్రత్యర్థి టిడిపి ఎస్ లత పై 89 ఓట్లు, వలస ఎంపిటిసిగా టిడిపి ఎం ఈ శ్వేత, తన సమీప ప్రత్యర్థి వైకాపా శివకుమార్ పై 483 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి విజేత లైన జెడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులకు డిక్లరేషన్ ఫారాలను అందజేశారు.